క్లుప్తంగా

చంద్రబాబులా గొప్పలు చెప్పను

● ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి భరత్



ఆటో స్టాండులో ఓట్లు అభ్యర్థిస్తున్న భరత్



దుకాణదారులను అభ్యర్థిస్తున్న దుర్గ

కుప్పం: చంద్రబాబులా గొప్పలు చెప్పనని ..కుప్పం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శంగా చేసేందుకు కృషి చేస్తామని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సు. దీర్, తన భార్య దుర్గతో కలిసి భరత్ జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు.

భరత్ గెలుపు కోసం ప్రచారం

రామకుప్పం: వైఎస్సార్ సీపీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్‌ను ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి కోరారు. బుధవారం రామకుప్పంలో ఆయన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఇందిరానగర్, జెడ్పీ హైస్కూల్ వీధి, ఎంపీడీఓ కార్యాలయ వీధుల్లో ఎన్నికల ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పుంగనూరు: తెలుగుదేశం పార్టీకి చెందిన మేలుపట్ల నాయకుడు హరి బుధవారం పుంగనూరులో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ విధానాలకు ఆకర్షితుడై తాను పార్టీలో చేరినట్లు హరి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లలిత, కౌన్సిలర్లు కమలమ్మ, జయకృష్ణ, పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, బాలు, ఎస్వీటి సోము, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నామినేషన్ విజయవంతం చేద్దాం

సదుం: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 19న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారని, దీనిని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప కోరారు. బుధవారం వారు సదుంలో మాట్లాడారు. నామినేషన్ కార్యక్రమానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయనున్నామని, ఆరోజు ఉదయం 9 గంటలకు పుంగనూరు డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభమయ్యే ర్యాలీకి మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రావాలని అభ్యర్థించారు.

నేటి నుంచి నామినేషన్ల పర్వం

పలమనేరు/కుప్పం: పలమనేరు, కుప్పం నియోజకర్గాల్లో సాధారణ ఎన్నికలకు సంబంధించి గురువారం నుంచి తమ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్టు పలమనేరు ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ మనోజ్‌రెడ్డి, కుప్పం రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు బుధవారం తెలిపారు.

జనంలోనే..మా పెద్దాయన

● ఏటా రెండుసార్లు పర్యటన
● భాస్కర్‌రెడ్డి ట్రస్టుతో సామాజిక సేవా కార్యక్రమాలు

పుంగనూరు: పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ప్రతి ఒక్కరూ పెద్దాయనగా పిలుస్తారు. ఈయన ప్రతి ఏటా రెండుసార్లు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు పరిష్కరించడం ఆయన నైజం. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న వారికి భాస్కర్‌రెడ్డి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయంతో ఆదుకుంటారు. ప్రజలే తన జీవితం అని ఆహర్నిశలు వారి కోసం పని చేయడంతో ఆయన జిల్లాలో తిరుగులేని నేతగా నిలిచారు.

పర్యటన ఇలా ...

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నిత్యం జనంలోకి వెళ్లేందుకు వేకువజాము నుంచి సిద్ధమవుతారు. నియోజకవర్గ కేంద్రమైన మున్సిపాలిటీతో పాటు పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాలు ఉన్నారు. మున్సిపాలిటీలో మొత్తం 31 వార్డులు ఉండగా, మండలాన్నింటా కలిపి 106 పంచాయతీలు, 876 గ్రామాలు ఉన్నాయి. ఏటా రెండు పర్యాయాలు పల్లెబాట పేరుతో ప్రతిపల్లెనూ రెండుసార్లు సందర్శించి జనంతో మమేకమవుతారు. ఇక అధికారిక, పార్టీ కార్యకర్తలు, ప్రజల ఆహ్వానం మేరకు సాగించే పర్యటనలతో ఏడాదంతా ప్రజల మధ్యనే గడుపుతూ ఉంటారు. ఈ పర్యటనల్లో పెద్దిరెడ్డి సామాన్యుడిలా కలిసిపోతారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తారు.

సేవా కార్యక్రమాలు

తన భాస్కర్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోట్లాది రూపాయలు విరాళాలుగా ఆలయాలకు, మసీదులకు, చర్చిలకు ఇచ్చారు. అలాగే మెకానిక్‌లకు ర్యాంపుల కోసం సుమారు రూ.50 లక్షలు విరాళమిచ్చారు. అనారోగ్యంతో బాధపడే వారికి వైద్యసేవలు అందించారు. వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లు తోపుడు బండ్లు, వీధి వ్యాపారులకు సోలార్ లైట్లు పంపిణీ చేశారు.



పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలతో మమేకమవుతున్న దృశ్యం

అభివృద్ధి పరుగు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3 దశాబ్దాలలో జరగని అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపించారు. మున్సిపాలిటీలో విద్యుత్‌ను ఆదా చేసేందుకు రూ.6 కోట్లతో సోలార్ ప్లాంటు ఏర్పాటు చేశారు. ప్రజలు ఉల్లాసంగా గడిపేందుకు 6 పార్కులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ డిపో, వందపడకల ఆసుపత్రి, ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు, మినీ బైపాస్ రోడ్డు, బైపాస్‌రోడ్డు, ఎంబీటీ రోడ్డు విస్తరణ కార్యక్రమాలు పూర్తి చేశారు. అలాగే తాగు, సాగు నీరు అందించేందుకు రెండు రిజర్వాయర్ల నిర్మాణానికి పూనుకుంటే. ఈ పనులను తెలుగుదేశం నాయకులు అడ్డుకోవడంతో బ్రేక్ పడింది. అలాగే కర్ణాటక సరిహద్దు జాతీయ రహదారిని రొంపిచెర్ల రహదారికి అనుసంధానం చేయించారు. ప్రతి గ్రామంలోను సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలు, వీధులు ఏర్పాటు చేశారు. ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ఆర్వో ప్లాంట్లు నిర్మించారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు నిర్మించారు. పడమట నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు 27 సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల ఫ్యాక్టరీ నిర్మించారు. అలాగే ఆర్డీఓ, ట్రాన్స్‌కో డీఈఈ కార్యాలయాలు ఏర్పాటు చేశారు.



పుంగనూరులో మెకానిక్‌లకు ర్యాంపులు విరాళంగా ఇచ్చిన ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి (ఫైల్)



పుంగనూరులో మసీదు నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసి ప్రార్థనలు చేస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి, ముస్లింలు



పుంగనూరు పల్లెబాటలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాం



మంగళంపేటలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మండలాన్ని అన్నింటా అభివృద్ధి చేశామని, దీనిని దృష్టిలో ఉంచుకుని రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ప్రతి పంచాయతీలో మంత్రి ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా పంచాయతీల్లో మహిళలు హారతులిచ్చి ఆయనకు ఘనస్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పార్టీలు, కుల మతాలకతీతంగా అర్హులందరికీ మేలు చేశామన్నారు. చంద్రబాబు ఆచరణకు సాధ్యం హామీలతో మళ్లీ ప్రజలను వంచించేందుకు వస్తున్నారని, ఆయనకు, ఉమ్మడి కూటమి అభ్యర్థులకు గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థి అభ్యర్థి మిథున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీ మోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, ఆనంద, విజయ భాస్కరరెడ్డి, రాజశేఖరరెడ్డి, సర్పంచ్ రాణెమ్మ, ఆలీభాయ్, రవీంద్రారెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్, చంద్రశేఖరరెడ్డి, రమణారెడ్డి, గురుస్వామి, వాసు, మధు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు వచ్చి ఆశీర్వదించండి



ఎంపీ రెడ్డెప్ప, పార్టీ నాయకులతో ఎమ్మెల్యే

పలమనేరు: పలమనేరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా వెంకటేగౌడ గురువారం ఉదయం 11 గంటలకు నామినేషన్ వేయనున్నారు. తొలుత ఎద్దుల సంత వీధిలోని ఓంశక్తి ఆలయంలో పూజలు చేస్తారు. టవర్‌క్లాక్‌కు ర్యాలీగా చేరుకుని అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తారు. ఆపై ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేస్తారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు వచ్చి ఆశీర్వదించాలని ఎంపీ రెడ్డెప్పతో కలసి బుధవారం వెంకటేగౌడ ఆహ్వానించారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, సీవీ కుమార్, సూపర్ బజార్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, మండీసుధా, వైస్ చైర్మన్ రవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నాం



తన భర్తను గెలిపించాలని అభ్యర్థిస్తున్న పావనీగౌడ

వి.కోట: టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 20 ఏళ్లుగా అభివృద్ధి నోచుకోని వి.కోట మండలాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే వెంకటేగౌడ అభివృద్ధి అంటే ఏమిటో చేతల్లో చూపించారని, దీనిని దృష్టిలో ఉంచుకుని మరోసారి తన భర్తను ఎన్నికల్లో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి పావనీగౌడ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం పత్రపల్లెలో ఆమె ప్రచారం చేశారు. ఎంపీపీ యువరాజు, నాయకులు పాల్గొన్నారు.

బాబు వంచనలను ఎండగట్టండి

పుంగనూరు: ఎన్నికల్లో చంద్రబాబునాయుడు తన పాలనలో ప్రజలను ఎంతగా దగా చేశాడో మరోసారి ప్రజల్లో ఎండగట్టాలని వైఎస్సార్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చింతలవీధిలో గృహసారథులు, మాజీ వలంటీర్లు, పార్టీ నేతలకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి, ఎస్ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్తంశెట్టి విశ్వనాథ్, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం సమావేశం నిర్వహించి మాట్లాడారు.

అగ్నిమాపక వారోత్సవాలు

పలమనేరు: ఇళ్లలో గ్యాస్ సిలిండర్ ప్రమాదాలపై మండలంలోని పెంగరగుంట గ్రామస్తులకు బుధవారం అవగాహన కల్పించి స్థానిక ఫైర్ ఆఫీసర్ మనోగరన్ తెలిపారు.

కుప్పం: స్థానిక బైపాస్ రోడ్డులోని పెట్రోల్ బంక్‌లో సిబ్బందికి ఆయిల్ ఫైర్స్, గ్యాస్‌తో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఆర్పాలి? అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

విద్యాసేవ నుంచి ప్రజాసేవలోకి...



టెన్త్ పిల్లలకు ఎన్‌వీజీ ఫౌండేషన్ ద్వారా అందజేసిన రైటింగ్ ప్యాడ్లు(ఫైల్)

● ఎన్‌వీజీ ఫౌండేషన్‌తో పదేళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు
● చదువుకోసం తాను పడ్డ కష్టం పేద విద్యార్థులు పడరాదనే సంకల్పం
● సామాన్యుడిగా వచ్చి ఎన్నికల్లో మాజీ మంత్రిని మట్టి కరిపించిన వైనం
● మరోసారి అమర్‌పై పోటీకి సిద్ధం

పలమనేరు: సామాన్య రైతు కుటుంబంలో జన్మించాడు. పేదరికం కారణంగా చదువుకోలేకపోయాడు. ఉపాధి కోసం పొరుగునే ఉన్న బెంగళూరుకు వెళ్లి, అక్కడ తాపీ పనులు చేస్తూ, తన జీవిత ప్రస్థానం మొదలెట్టాడు. పదేళ్లలో బిల్డర్, రియల్టర్‌గా మారాడు.. ఎంత సంపాదించినా చదువుకోలేదనే బాధ వెంటాడుతూ ఉండేది. తనలా ఏ పేద విద్యార్థీ చదువుకు మధ్యలో స్వస్తి పలకరాదనే సంకల్పంతో పదేళ్ల క్రితం ఎన్‌వీజీ ఫౌండేషన్ ఏర్పాటు చేశాడు. అప్పటి నుంచి ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో విద్యాసామగ్రి పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇన్నేళ్ల కాలంలో వేలాది మంది భవితకు తనవంతు పునాదులు వేశారు. సీన్ కట్ చేస్తే.. సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువై, వైఎస్సార్, జగనన్నల స్ఫూర్తితో సామాన్యుడిలా రాజకీయాల్లోకి వచ్చి, అసమాన్యుడిగా మారిన ఆ వ్యక్తే ప్రస్తుత పలమనేరు ఎమ్మెల్యే నల్లప్పగారి వెంకటేగౌడ.


ఆది నుంచీ సంచలనాలే...

2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కావడం అప్పట్లో సంచలమైతే మాజీ మంత్రి అమరనాథ రెడ్డిపై ఆ ఎన్నికల్లో 33 వేల మెజారిటీతో గెలవడం పెను సంచలనంగా మారింది.ఎవరేమనుకున్నా తన పని తాను చేసుకుంటూ ముందుకెళ్లే వెంకటేగౌడ ఆత్మవిశ్వాసం, నిజాయితీ, కష్టపడే తత్వం అతడిని మంత్రిని ఢీకొట్టే సమర్థుడిగా నిలబెట్టింది. వైఎస్సార్‌సీపీ పాలనలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి గడపకూ నాలుగైదు సార్లు వెళ్లి, ప్రజలతో మమేకమయ్యారు. దీంతో రెండోసారి ఆయనకు వైఎస్సార్‌సీపీ టిక్కెట్ దక్కింది. పాత ప్రత్యర్థి అయిన మాజీ మంత్రి అమర్‌పైనే ఈసారి కూడా ఆయన ఎన్నికల బరిలో సై అంటున్నారు. ఆయనకు భార్య పావనీగౌడ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సేవా తత్పరుడు..అనితర సాధ్యుడు

చదువుకు పేదరికం అడ్డురాకూడదని భావించి ఎన్‌వీజీ ట్రస్టు పేరిట సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలో ఏటా1.40లక్షల మందికి విద్యాసామగ్రిని, టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు పరీక్షల సమయంలో 16వేల మందికి రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు ఇస్తున్నారు. కొత్త సంవత్సరంలో ఇళ్లకు క్యాలెండర్లు, దేవాలయాలు, మసీదులు, చర్చిలకు సాయాలు, పేదల వివాహాలకు ఆర్థిక సాయం తన ట్రస్టు ద్వారా చేస్తూ ప్రజలకు చేరువయ్యారు. ఆ సేవా గుణం కూడా ఎమ్మెల్యే కావడానికి దోహదపడింది. పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో చురుగ్గా వ్యవహరిస్తూ తనదైన ముద్ర వేశారు. పార్టీ పెద్దల వద్ద గుడ్ అనిపించుకున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పేరు పెట్టి పిలిచే చనువు, పరిచయాలు ఉన్నాయి. ఆత్మవిశ్వాసమే తన బలంగా ప్రజలే దేవుళ్లుగా క్యాడర్‌ను నమ్ముకుని ముందుకుసాగుతున్నారు.

జగనన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..



జగనన్న నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ ప్రజలకు జగనన్న పాలనలో సంక్షేమ పథకాలందాయి. గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం జగనన్న పాలన సాకారమైంది.ఈ ఐదేళ్లలో పేదల బతుకుల్లో వెలుగులు నింపాం. వారి ఆశలకు తగ్గటు పనిచేశా. అందుకే ఈ ఎన్నికల్లో మరోసారి ప్రజల ఆశీస్సులలో తప్పకుండా గెలుస్తాననే నమ్మకం ఉంది.

వెంకటేగౌడ, పలమనేరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి

వైఎస్సార్‌సీపీ ప్రచారాల జోరు

పుంగనూరు: రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా వెంకట మిథున్‌రెడ్డిని మరో సారి గెలిపించాలని కోరుతూ కరపత్ర ప్రచారం చేస్తున్నారు. బుధవారం పట్టణంలోని పీఆర్ఆర్ వారియర్స్ ఆధ్వర్యంలో డాక్టర్లు శివ, శరణ్, లయ స్నేక్లబ్ ప్రతినిధులు త్రిమూర్తిరెడ్డి, రెడ్డిజన సంక్షేమ సంఘం నాయకులు మధుసూదన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు ముల్లంగి విజయకుమార్, బాలసుబ్రమణ్యం, పీఎల్.శ్రీధర్, బ్రాహ్మణ సంఘ ప్రతినిధి ఆర్‌కె. రామకృష్ణ, రమణరావు, విశ్రాంత మిలటరీ ఉద్యోగులు కృష్ణప్ప, శ్రీనివాసులు, రెడ్డెప్ప, భవన కార్మికుల సంఘ నాయకులు కేశవరెడ్డి, భాస్కర్, పట్టణ సచివాలయాల కన్వీనర్ వరదారెడ్డి, మైనారిటీ నాయకులు, ముతవల్లీ అజీజ్‌సాహెబ్, ఎస్‌కెపి.ఖాజా, అయూబ్‌ఖాన్, బీటీ అతావుల్లా, ఇంతియాజ్‌ఖాన్ ప్రచారం చేశారు. అలాగే ముస్లిం యూత్ నాయకులు ఇర్ఫాన్, అఫ్రీద్, మాలిక్, మమ్ము, అమ్ముకుట్టి కరపత్ర ప్రచారం చేశారు. రహమత్ నగర్‌లో సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్, కౌన్సిలర్లు సాజిదాబేగం, ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు వైస్ చైర్‌పర్సన్ లలిత జోరుగా ప్రచారం చేశారు. ముస్లిం యూత్ ఇర్షాద్, ఆసిఫ్, కమర్, యూసుఫ్, షామీర్, అస్లాం, అయాజ్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లె: కాగతి గ్రామ పంచాయతీ పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, సర్పంచ్ షంషీర్‌బాషా, డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌బాబు, నేతలు చిన్నప్ప, శ్రీనివాసులు, గిరిబాబు , రామకృష్ణ, బ్రహ్మానంద రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, అలాగే గడ్డంవారిపల్లెలో చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్‌ల యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు, సర్పంచ్ భాగ్యవతి, ఎంపీటీసీ శ్రీరాములు,అలాగే పందిళ్లపల్లె పంచాయతీలో వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పలువురు నేతలు పాల్గొన్నారు.

సదుం: చెరుకువారిపల్లె, మొరవపల్లె పంచాయతీలలో బుధవారం మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీపీ ఎల్లప్ప, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌లు ఐశ్వర్య, జగన్నాథం, ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున, తేజారెడ్డి, దామోదర్ రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, యాదవేంద్ర రెడ్డి, వెంకటరెడ్డి, గణేష్ రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: పట్టణంలోని కొత్తపేటలో, అలాగే మండలంలోని కొలమాసనపల్లె పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా వెంకటేగౌడకు, ఎంపీగా రెడ్డెప్పలకు ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కౌన్సిలర్ రమేష్‌రెడ్డి, జగదీష్, ప్రసాద్, కొలమాసనపల్లె పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

అంతా రామమయం







పట్టువస్త్రాల సమర్పణకు వస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, కొలమాసనపల్లె రామాలయంలో..వి.కోట: హారతి ఇస్తున్న జెడ్పీ చైర్మన్

● వాడవాడలా ఘనంగా నవమి వేడుకలు

పలమనేరు: మండల వ్యాప్తంగా నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్దగాండ్ల వీధిలోని శ్రీరాముల ఆలయం, బజారువీధిలోని అభయాంజనేయస్వామి ఆలయం, పాతపేటలోని భజనగుడి, వేణుగోపాలస్వామి ఆలయం, శ్రీపొట్టి శ్రీరాములు జవిళివీధిలోని శ్రీసీతారామాంజనేయుల స్వామి భజన మందిరం, పట్టణ సమీపంలోని చెరువుకట్టపై ఉన్న ఆంజనేయస్వామి ఆలయం, కొలమాసనపల్లెలోని సెల్వరాజస్వామి, అంజనాద్రి ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. పలుచోట్ల భక్తులకు నిర్వాహకులు వడపప్పు, పానకంలతో పాటు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కొలమాసనపల్లెలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు. బజారువీధిలోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప స్వామివార్లకు పట్టువస్త్రాలను సమర్పించి పూజల్లో పాల్గొన్నారు. పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



భక్తిపాటలతో ఆకట్టుకున్న ముస్లిం వృద్ధుడు

స్థానిక పాతపేటలోని రామాలయ భజన మందిరం వద్ద అక్కడి స్థానిక ముస్లిం వృద్ధుడు లవకుశలోని ×సందేహించకు అమ్మా..×రఘురాముని సేవలో సీతమ్మా..× అంటూ పాటలు పాడి ఆకట్టుకున్నారు. దీన్ని కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అది వైరల్ అవుతోంది.

రాయలపేటలో..

పెద్దపంజాణి: మండలంలో రాయలపేటలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు మూవిరాట్‌లకు విశేషపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులను పలు రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి పూజలు చేశారు. శివాచారస్తులు, విశ్రాంత హెచ్‌ఎం గట్టు శాంతకుమారి ఉభయదారులుగా వ్యవహరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రి ఉత్సవమూర్తులను హంస వాహనంపై పుర వీధుల్లో ఊరేగించారు. ఆలయ ధర్మకర్తలు సూదం శెట్టి జానకిరాం, పట్టాభిరాం పర్యవేక్షించారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయం , కార్వేటికొండపై ఉన్న శ్రీధ్యానాభిరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం సీతాలక్ష్మణ సమేత రామచంద్రస్వామిని విశేషంగా అలంకరించారు. అభయాంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ చేశారు.

రామ..రామ..జయ సీతా రామా!

వి.కోట: పట్టణంలోని రామాలయంలో నవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులతోపాటు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు సీతారాములను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం వద్ద అఖండ జ్యోతి, రామకోటి, కోలాటాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పానకం, వడపప్పు,మజ్జిగ, ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి కోలాహలంగా ఊరేగించారు.

పుంగనూరులో..

పుంగనూరు: పట్టణంతోపాటు మండలంలోని పలు ఆలయాలలో నవమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక హనుమంతరాయుని దిన్నిలోని శ్రీ అభయాంజనేయస్వామి, కోనేటి వద్ద వీరాంజనేయస్వామి, సుబ్బమ్మ చెరువు వద్ద ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.

కల్యాణం..కమనీయం

చౌడేపల్లె: మండలంలో గడ్డంవారిపల్లెలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో సీతారాములు, ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులకు ఆలయ ధర్మకర్త ఆవుల మోహన్‌రెడ్డి దంపతులు వేదపండితులు ఆనందాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజల అనంతరం శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు హాజరై తిలకించారు. భక్తులకు తీర్థప్రసాదాల వితరణతోపాటు అన్నదానం చేశారు.



పెద్దపంజాణిలో..,



బైరెడ్డిపల్లెలో..



వి.కోటలో..

సదుంలో..

సదుం: స్థానిక రామ భజన మందిరం, వాల్మీకి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాటిగుంటపాలెం కోదండ రామాలయంలో పంచామృతాభిషేకం, కల్యాణోత్సవం చేశారు. పెడకంటివారిపల్లెలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

పులిచెర్ల మండలంలో..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని 106 రామిరెడ్డిగారిపల్లె పంచాయతీ చెరువు ముందరపల్లెలోనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

రొంపిచెర్ల మండలంలో..

రొంపిచెర్ల: స్థానిక శ్రీరాములగుడి వీధిలోని కోదండ రామస్వామి ఆలయంలో అభిషేకాలు, కళ్యాణం , హోమం..ఇత్యాది కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు దంపతులు సంప్రదాయ వస్త్రధారణలో కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నదానం చేసింది. అలాగే చిచ్చిలివారిపల్లె, పెద్ద మల్లెల, లోకవారిపల్లె, పెద్ద కురవపల్లె గ్రామాల్లోనూ నవమి వేడుకలు నిర్వహించారు.







చౌడేపల్లె: గడ్డంవారిపల్లెలో కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు, హాజరైన ప్రజలు, రొంపిచెర్ల: కోదండరామస్వామి ఆలయంలో..

ఆలయాలు కిటకిట



కుప్పం: విశేష అలంకరణలో శ్రీసీతారామ లక్ష్మణ సమేత విగ్రహాలు

కుప్పం: స్థానిక శ్రీరామాలయం, సీతారామాంజనేయ దేవాలయాల్లో స్వామివారికి ప్రత్యేకంగా అభిషేక పూజలు చేశారు. భక్తుల శ్రీరామ నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. అంతేకాకుండా పట్టణ వీధుల్లో అక్కడక్కడా సీతారాముని చిత్రపటాలు ఏర్పాటు చేసి పూజలు చేశారు. పానకం, మజ్జిగ, పెసరపప్పు ప్రసాదంగా పంపిణీ చేశారు. పట్టణ సమీపంలోని ఆంజనేయ దేవాలయంలో ఉదయం పంచామృత అభిషేకం, మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. రాత్రి ఆంజనేయస్వామి ఉత్సవమూర్తిని పట్టణంలో ఊరేగించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు.

రామకుప్పం మండలంలో..

రామకుప్పం: మండలంలోని రామాలయం, ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తిప్రపత్తులతో నవమి వేడుకలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజలు, విశేష అలంకరణలు చేశారు. భక్తులకు పానకం పంపిణీ చేశారు. సింగసముద్రం రామాలయంలో సీతారాముల కళ్యాణోత్సవం అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.



రామకుప్పం: సింగసముద్రంలో..

గుడుపల్లె మండలంలో..

గుడుపల్లె: అనగర్లపల్లె, సాలచింతనపల్లె, చిన్నశెట్టిపల్లె, సంగనపల్లె గ్రామాలలోని ఆంజనేయస్వామి ఆలయాలలో నవమి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రామాలయాలలో భక్తులు భజనలు చేసి రామకోటి కార్యక్రమం నిర్వహించారు. సీతారాముల ఉత్సవమూర్తులను ఊరేగించారు.